తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
శనివారం
20 ఏప్రిల్ 2024
పేజీలు : 08



# విప్లవ గీతాలు, ఎర్రజెండాలతో ఎరుపెక్కిన చల్లగరిగ

## నింగికేగిన విప్లవవీరులకు వివిధ సంఘాల నివాళి..






- బూటకపు ఎన్ కౌంటర్లను ఆపాలని డిమాండ్..
- అశ్రునయానాల మధ్య సుధాకర్ దంపతులకు కడసారి వీడ్కోలు..

**చిట్యాల, ఏప్రిల్ 19 (జనంసాక్షి):** ఎర్రజెండాలతో ఎరుపెక్కిన చల్లగరిగ విప్లవ గీతాలతో దద్దరిల్లింది. వివిధ సంఘాల రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పాల్గొని సుధాకర్ దంపతులకు విప్లవ జోహార్లు అర్పించారు. బూటకపు ఎన్ కౌంటర్లను ప్రభుత్వం ఆపివేయాలని డిమాండ్ చేశారు. కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, వివిధసంఘాలు, రాజకీయపార్టీల నేతలు ఆంత్యక్రియల్లో పాల్గొని సుధాకర్ దంపతులకు కడసారి వీడ్కోలు పలికారు. ఛత్తీస్ గఢ్ రాష్ట్రం కాంకేర్ జిల్లాలోని చొట్టెబెటియా పోలీస్ స్టేషన్ పరిధిలోని గల అడవుల్లో ఈ నెల 16న జరిగిన భారీ ఎన్ కౌంటర్ లో చత్తీస్ గఢ్ రాష్ట్రంలోని ఉత్తర బస్తర్ ఏరియా జిల్లా కార్యదర్శి సిరిపెల్లి సుధాకర్(40) అలియాస్ శంకర్, ఆయన భార్య సుమన అలియాస్ రజితలు మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా సుధాకర్ దంపతుల మృతదేహాలను గుర్తించిన కుటుంబసభ్యులు శుక్రవారం స్వగ్రామమైన జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని చల్లగరిగకు తీసుకువచ్చారు. ఈ విషయం తెలుసుకున్న వివిధ ప్రజాసంఘాల నేతలు, బంధుమిత్రులు, అభిమానులు, చుట్టుపక్కల వారు చేరుకుని విప్లవ దంపతుల మృతదేహాలను చూసి కంటతడి పెట్టారు. ఈ సందర్భంగా పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహయ కార్యదర్శి మాదాన కుమారస్వామి, అమరుల బందుమిత్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అంజమ్మ, అమరుల బందుమిత్రుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శాంతక్క, పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీపతి రాజగోపాల్, విప్లవ రచయితల సంఘం నాయకులు బాలసాని రాజయ్య, తెలంగాణ ప్రజాఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్, అమరుల బందుమిత్రుల సంఘం రాష్ట్ర కమిటి సభ్యురాలు శోభ తో పాటు మరికొంత మంది నేతలు మృత దేహాలపై ఎర్రనిగుడ్డను కప్పి జోహార్ అమరవీరులకు అంటూ మిగతా 2లో..

# జనజీవన స్రవంతిలో కలవండి

- మీ ఉపాధి- సంరక్షణ- సంక్షేమం ప్రభుత్వ బాధ్యత..
- లొంగిపోయిన మావోయిస్టులకు నగదు రివార్డ్ అందించిన జిల్లా ఎస్ పి డాక్టర్ శబరీష్





**ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 19(జనంసాక్షి) :** మావోయిస్టు భావజాలానికి ఆకర్షితులై తొందరపాటు తనంతో మావోయిస్టు పార్టీలో చేరి కొద్దికాలంలోనే మావోయిస్ట్ భావజాలం సరికాదని ప్రభుత్వం ద్వారా మాత్రమే మంచి చేకూరుతుందని గ్రహించి మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలు కాలం చెల్లిన సిద్ధాంతాలని ప్రస్తుత పరిస్థితులలో మావోయిస్టు పార్టీ ద్వారా ప్రజలకు మంచి చేకూరదని రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకుంటూ ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు పొందుకొని తమ కుటుంబంతో కలిసి హాయిగా జీవించడానికి మిగతా 2లో..

# వ్యయ రికార్డులను పరిష్టంగా నిర్వహించాలి

- ఎన్నికల వ్యయ పరిశీలకులు ఏ. ధీలీబన్

**వరంగల్ ప్రతినిధి: ఏప్రిల్ 19(జనం సాక్షి) :** ఎన్నికలకు సంబంధించిన ఖర్చుల రికార్డులను పటిష్టంగా నిర్వహించాలని వరంగల్ పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు ఏ. ధీలీబన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వ్యయ పరిశీలకులు ధీలీబన్ హనంకొండ కుడా కాంప్లెక్స్ లోని జిల్లా సహకార కార్యాలయంలో ఏర్పాటుచేసిన వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ ఎన్నికల వ్యయ పర్యవేక్షణ కార్యాలయాన్ని సందర్శించి నిర్వహిస్తున్న వ్యయ రికార్డ్ లను ఆయన పరిశీలించారు. పార్లమెంట్ నియోజకవర్గంలో ని 7 అసంబ్లీ సెగ్మెంట్లలో సహాయ వ్యయ పరిశీలన అధికారులతో సమన్వయం చేసుకొని ఆర్ ఓ స్థాయిలో ప్రతిరోజు వ్యయ నివేదికలను క్రోడీకరించు కోవాలని అన్నారు. అనంతరం వరంగల్




పశ్చిమ ఆర్డీఓ( ఏ ఆర్ ఓ,) పరకాల ఆర్డీఓ( ఏ ఆర్ ఓ,) కార్యాలయాలను వ్యయ పరిశీలకులు సందర్శించి ఎన్నికల వ్యయ నమోదు తీరును పరిశీలించారు. అకౌంటింగ్ టీంలు నమోదు చేస్తున్న వివరాలను అడిగి తెలుసుకుని సమర్ధ నిర్వహణకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తూ వరంగల్ పార్లమెంట్ స్థానానికి మిగతా 2లో..

# కారు పార్టీ నుండి కాంగ్రెస్‌లోకి 'సత్తూరి'

- పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్, ఎమ్మెల్యే సమక్షంలో చేరిక
- కాంగ్రెస్ పాలనకు ఆకర్షితుడనయ్యా: సత్తూరి నాగరాజు



**రాయపర్తి, ఏప్రిల్ 19 (జనంసాక్షి) :** రాయపర్తి మండల బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు,సోషల్ మీడియా ఇంచార్జ్ సత్తూరి నాగరాజు బిఆర్ ఎస్ పార్టీ కి రాజీనామా చేసి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి,నియోజకవర్గ శాసన సభ సభ్యురాలు ఝాన్సీ యశస్వినీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పలు అభివృద్ధి పనులకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరుతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా గల్లంతు కావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీలో పాత కొత్త లేకుండా అందరూ కలిసి పనిచేసే పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. త్వరలో జరిగే ఎంపీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం నుండి భారీ మెజార్టీ వచ్చే విధంగా ప్రతి కార్యకర్త సైనికులలా పని చేయాలని పిలుపునిచ్చారు.

### కాంగ్రెస్ పాలనకు ఆకర్షితుడనయ్యా: సత్తూరి నాగరాజు

కాంగ్రెస్ లో చేరిన అనంతరం సత్తూరి నాగరాజు మాట్లాడుతూ యువతను ఆకర్షించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి పాలన ఉంది.పాలకుర్తి నియోజక వర్గంలో యువతను ఆకర్షించేలా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ని ఏర్పాటు చేయడం నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచేలా కార్యాచరణ ఉండడం వలన ఆకర్షితుడనయ్యి మిగతా 2లో..

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

● డిసిసిబి చైర్మెన్ విజయమ్మ

**ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 19(జనంసాక్షి) :** ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్కరికి ఉద్యోగ విరమణ అనేది తప్పనిసరిగా జరుగుతుందని ములుగు డిసిసిబి ఛైర్మెన్ విజయమ్మ అన్నారు. శుక్రవారం వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ పిడి గా పని చేసిన సంఘ చేరాలు ఉద్యోగ విరమణ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధిక అధ్యక్షతన ఏర్పాటు చేయగా డిసిసిబి చైర్మెన్ హాజరై మాట్లాడారు. గత 38 సంవత్సరాల సుదీర్ఘ



ఉద్యోగ జీవితాన్ని సంతోషంగా పూర్తి చేసుకుని సంపూర్ణ ఆరోగ్యంగా ఉద్యోగ విరమణ పొందడం అనేది అదృష్టంగా భావించాలన్నారు. జిల్లా రాష్ట్ర జాతీయస్థాయిలో పేరును సాధించి ఎందరో మంది విద్యార్థులను ఉన్నత శిఖరాలు అధిరోహించే విధంగా కృషి చేసిన చేరాల సేవలు అభినందనీయమని కొనియాడారు. క్రమశిక్షణతో కూడిన వృత్తిని కొనసాగించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం కూడా సంఘ చేరాలుకే సాధ్యమైందని అన్నారు. అనంతరం వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు శాలువాలతో పుష్ప గుచ్ఛాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలోఎంఈఓ శ్రీనివాసులు, మాజీ ఎంఈఓ ఐలయ్య, పీఈటీలు బలరాంరెడ్డి, సారయ్య, మల్లయ్య, శరత్, శ్రీధర్, లక్ష్మీనారాయణ, వేణు, ఉపాధ్యాయులు బాబురావు, సాలేంద్రం, వేణు తదితరులు పాల్గొన్నారు.

# కారు పార్టీ నుండి కాంగ్రెస్‌లోకి 'సత్తూరి'



పార్టీలో చేరానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు ఆమ్యా నాయక్, రాయపర్తి మండల అధ్యక్షులు, రవీందర్ రెడ్డి, సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు గోవర్దన్ రెడ్డి, మండల నాయకులు నర్సన్న, శేఖర్, మద్దెల. వెంకటేష్, ఉప సర్పంచ్ గంగ లక్ష్మి, యూత్ అధ్యక్షులు కందుకూరి కృష్ణ, వడ్డెపెల్లి. సోమేశ్వర్, మాజీ సర్పంచ్ లాక్యా నాయక్, గ్రామపార్టీ అధ్యక్షులు జితేందర్, ఎల్లారెడ్డి, మండల ముఖ్యనాయకులు, మాజీ తాజా ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన



**ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 19(జనంసాక్షి) :** అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ఇంచర్ల గ్రామంలోని ప్రభుత్వ గిరిజన గురుకుల పాఠశాలలో అగ్నిమాపక సిబ్బంది అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహించారు. అగ్నిమాపక కేంద్ర అధికారి ఎండి రహీం మాట్లాడుతూ ఏమైనా అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఏ విధంగా అరికట్టాలో, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పాఠశాలలోని విద్యార్థులకు మాక్ డ్రిల్ ప్రోగ్రాం చేసి వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, ఎండి అబ్దుల్ రహీం ఫైర్ ఆఫీసర్, టి నగేష్ ఎల్ ఎఫ్, పి మధుసూదన్ డిఓపి, ఆర్ భార్గవ్ ఎఫ్ఎం, ఎం మహేందర్ ఎఫ్ఎం మరియు గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నామినేషన్‌ను విజయవంతం చేయాలి

● డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



**జనగామ బ్యూరో, ఏప్రిల్ 19(జనంసాక్షి ):** ఈ నెల 21వ తేదీ ఆదివారం రోజున చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ కార్యక్రమం. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు ,భువనగిరి పార్లమెంటు ఎన్నికల సమన్వయ కర్త మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అతిథులుగా వస్తున్నారు కావున కావున జనగామ నియోజకవర్గంలోని యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, అన్ని గ్రామ కమిటీల అధ్యక్షులు, అన్ని బూత్ కమిటీల సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు నాయకులు, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, మహిళ విభాగాలు, కార్మిక కర్షక మేధావులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా జనగామ డిసిసి అధ్యక్షులు జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పిలుపునిచ్చారు.

# హార్డ్ కాపీలను సమర్పించండి

● జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి తుల రవి

**ములుగు ప్రతినిధి,ఏప్రిల్19(జనం సాక్షి):** ములుగు జిల్లాలో 90% పైగా ఉత్తీర్ణత సాదించిన ప్రైవేట్ జూనియర్ కళాశాలల యజమాన్యం వారు 2024-25 విద్య సంవత్సరములో గాను కార్పోరేట్ కళాశాలల స్కీం నందు **www.telanganaepass.cgg.gov.in** లోని **E pass College login** నందు తేది 27 ఏప్రిల్ 2024 లోపు నమోదు చేసుకొని సంబందిత హార్డ్ కాపీలను జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి కార్యాలయం ములుగు లో 27 ఏప్రిల్ 2024 సాయంత్రం 5.00 గంటలలోపు సమర్పించగలరని తుల రవి జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి ఒక ప్రకటనలో కోరారు.

# విప్లవ గీతాలు, ఎర్రజెండాలతో ఎరుపెక్కిన చల్లగరిగ

నినదించారు. విప్లవ గీతాలను ఆలపించారు. ఎన్ కౌంటర్లన్నీ ప్రభుత్వ హత్యలేనని,వెంటనే ఎన్ కౌంటర్లను ఆపివేయాలని, ఆదివాసీ ప్రాంతాల్లో పోలీస్ క్యాంపులు ఎత్తివేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. అనంతరం ఎర్రని జెండాలు చేబూని, డప్పుచప్పుళ్ల మధ్య సుధాకర్ దంపతులకు అంత్యక్రియలు నిర్వహించారు. మిట్ట మధ్యాహ్నం మండుటెండలో ఊరేగింపుగా వెళ్తూ ప్రధాన సెంటర్ల వద్ద విప్లవ గేయాలు ఆలపిస్తూ, జోహార్లు అర్పిస్తూ చివరికి ఊరి సమీపంలోకి తీసుకెళ్లి సుధాకర్ దంపతుల మృతదేహాలను ఖననం చేసి తుది వీడ్కోలు పలికారు. అంత్యక్రియల్లో ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు



గూట్ల తిరుపతి, తాజా మాజీ సర్పంచ్ లు కర్రె మంజుల అశోక్ రెడ్డి, పువ్వాటి రాణి వెంకన్న, పుట్టపాక మహేందర్, విరసం నేతలు, బంధుమిత్రులు, మాజీలు, అభిమానులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైంది

● జిల్లా స్వీప్ నోడల్ అధికారి వినోద్ కుమార్



**జనగామ బ్యూరో, ఏప్రిల్ 19(జనంసాక్షి ):** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైందని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటును ఉపయోగించుకోవాలని జిల్లా స్వీప్ నోడల్ అధికారి వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం నాడు, జిల్లాలోని పెంబర్తి గ్రామంలోని ఉపాధి హామీ కూలీలతో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు స్వీప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వ్యయ రికార్డులను పరిష్టంగా నిర్వహించాలి

పోటీ చేయు రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఆమోద, ఆమోద యోగ్యం కాని ప్రతి ఖర్చుల వివరాలను సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ టీమ్, వి.ఎస్.టి., వి.వి.టి లు సెగ్మెంట్ల వారిగా నమోదు చేయాలన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ద్వారా నిర్వహించు ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు, రోడ్ షోలు అన్నింటిని వీడియో సర్వేయలెన్స్ టీం సభ్యులు రికార్డింగ్ చేసి వీడియో పరిశీలన సభ్యుల ద్వారా సదరు వీడియో పరిశీలించి వివరాలను అకౌంటింగ్ టీం సభ్యులతో సమన్వయం చేసుకొని షాడో అబ్జర్వేషన్ రిజిస్టర్ లో తప్పకుండా నమోదు చేసి పూర్తి వివరాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించాలన్నారు. ర్యాలీ లు, సమావేశాలు ద్వారా నిర్వహించిన పార్టీ, ప్రచార ఖర్చులు నిర్ణయించిన ధరల ప్రకారం నమోదు చేయాలని అన్నారు. పోటీ చేయు అభ్యర్థులు తమ ప్రచార వ్యయ ఖర్చుల వ్యయ అకౌంట్ లు, రిజిష్టర్ లు సక్రమంగా నిర్వహించాలన్నారు. వ్యయ పరిశీలకులు అభ్యర్థుల ఖర్చులను నామినేషన్ వేసిన తర్వాత ఎన్నికల సందర్భంగా, ఎన్నికల అనంతరం పరిశీలన చేయనున్నారని, పరిశీలనకు మధ్య మూడు రోజుల వ్యవధి ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యయ నోడల్ అధికారి రామిరెడ్డి, సహాయ నోడల్ అధికారి సంజీవ రెడ్డి, వరంగల్ పశ్చిమ, పరకాల ఏఆర్ ఓలు వెంకటేష్, నారాయణ, తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఏఈఓలు పాల్గొన్నారు. అనంతరం 104 పరకాల అసంబ్లీ సెగ్మెంట్ లోని కటాక్షపూర్‌ను ఆకస్మికంగా సందర్శించి స్టాటిక్ సర్వేలెన్స్ టీం నిర్వహణను పరిశీలించి నిఘా బృందాలు సమర్థంగా నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, డబ్బు, మద్యం ఇతర వస్తువుల పంపిణీ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

# జనజీవన స్రవంతిలో కలవండి

జిల్లా ఎస్పీ ముందు లొంగిపోయినట్లు తెలియచేసారు. వాజీడు మండలం ప్రొగాళ్లపల్లికి చెందిన పుల్లూరు నాగరాజు, భద్రాద్రి కొత్తఊడెం జిల్లా చర్ల మండలం బూర్గుపాడుకు చెందిన నుప భీమా, ముచకి దుల్లో లొంగిపోయినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ లొంగిపోయిన సిపిఐ (మావోయిస్ట్) పార్టీ వారి పునరావాసం మరియు సంక్షేమం కోసం ప్రభుత్వం ద్వారా అందించబడిన రివార్డ్ మొత్తాన్ని డిడిల రూపంలో మంజూరు చేయడం జరిగిందని కాలం చెల్లిన సిద్ధాంతాలతో అడవులలో పోరాడడం నిరుపయోగమని ప్రజల మధ్య ప్రజా వేదికల మధ్య ప్రజల కోసం పాటుపడాలని ఇకనైనా ప్రజలను అభివృద్ధి వైపు నడిపించడంలో ప్రభుత్వానికి తోడుగా నడవాలని ధైర్యంగా పోలీస్ ముందు లొంగిపోయి నాగరిక సమాజంలోకి ప్రభుత్వం ద్వారా లభించు రివార్డును అందుకొని తమ కుటుంబంతో హాయిగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజేష్ తివారి కమాండంట్ 39 బెటాలియన్, ములుగు డి ఎస్ పి రవీందర్ పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా నీటి ఎద్దడిని నివారించాలి

- అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** పక్కా ప్రణాళికతో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలో తాగునీటి సమస్యల నివారణ, అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిపై మండలాల ప్రత్యేక అధికారులు ఎం.పి.డి.ఓ, ఎపిఓ, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే 3 నెలల పాటు ఎండల తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నందున పక్కా ప్రణాళికలతో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ఎండల తీవ్రత వల్ల నీటి నిల్వలు అడుగంటి పోయే అవకాశం ఉందని వెంటనే గుర్తించి ప్రత్యామ్నాయంగా వ్యవసాయ బోర్ల నుండి త్రాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ పైపు లైన్ ద్వారా నీరు సరఫరా చేసే క్రమంలో ఎక్కడైనా సాంకేతిక లోపం తలెత్తినా, పైపులు పగిలిపోవడం, గేట్ వాల్వ్ లీకేజీలు జరగడం లాంటివి జరిగినా గుర్తించి తక్షణమే మరమ్మతులు చేపట్టే విధంగా ఎంపిడిఓలు గ్రిడ్, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు కృషిచేయాలని తెలిపారు. ఈ 3 నెలలపాటు అప్రమత్తంగా ఉంటూ పరిస్థితి జఠిలం కాకముందే జాగ్రత్తలు చేపట్టాలనీ అధికారులు అనునిత్యం గ్రామ పంచాయతీలలో క్రమం తప్పక పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మన జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, రానున్న రోజుల్లో మంచినీటి సమస్య క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పర్యవేక్షణ చేయాలన్నారు. హరితహారం మొక్కలు, గ్రామ పంచాయతీల్లో చేపట్టిన పనులపై పాయింట్ టు పాయింట్ తెలిసి ఉండాలని అన్నారు. అదేవిధంగా అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా పాఠశాలల్లో జరుగుతున్న మౌలిక సదుపాయాల పనులను జాప్యం చేయకుండా పాఠశాలలు పున ప్రారంభం లోపు పూర్తి చేయాలన్నారు. 271 పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పనులు చేపట్టాల్సి ఉండగా 209 పాఠశాలలకు ఇంజినీరింగ్ అధికారులు అందచేసిన ప్రతి పాదనల మేరకు పరిపాలనా అనుమతులు జారీ చేశామని, మిగిలిన 62 పాఠశాలల ప్రతి పాదనలు శనివారం వరకు అందచేయాలని విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్లో ప్రతి విషయం విద్యాశాఖ అధికారులకు తెలిసి ఉండాలని తెలిపారు. వివోఏ లకు అప్పగించిన పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్ తరగతి గదుల్లో రూపుదిద్దుకునే ప్రాముఖ్యత కలిగిన పనులని పకడ్బందీగా చేయాలని అన్నారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పనుల్లో జాప్యం జరిగినా, నాణ్యత లోపించినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిని ప్రతి సోమవారం తనిఖీ చేయడం జరుగుతుందని పనుల్లో జాప్యం జరిగినా, నాణ్యత లోపించినా సంబంధిత ఎంపీడీవోలకు మెమోలు జారీ చేస్తామని అన్నారు. తక్షణమే ఎంపీడీవోల ఖాతా నుండి వివోఏ సంఘాల వారి అకౌంట్ లలో డబ్బులు జమ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.వెంకటేశ్వర్లు, జడ్పి సీఈఓ విజయలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, డి.ఆర్.డి.ఓ నరేష్, డి.పి.ఓ నారాయణ రావు, గ్రిడ్ ఈఈ మాణిక్యారావు, విద్యాశాఖ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడివోలు, ఎంపీవోలు, పిఆర్ ఇంజనీరింగ్, ఆర్ డబ్ల్యూ యస్, గ్రిడ్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## కర్టెవా అగ్రి సైన్స్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు



**ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 19(జనంసాక్షి) :** వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో కార్టేవ అగ్రిసైన్స్ కంపెనీ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా కార్టెవ కంపెనీ ప్రతినిధి అయినటువంటి పూజిత మోగి పురుగు దాని జీవిత చరిత్ర గురించి క్షుణ్ణంగా వివరించడం జరిగింది. అదేవిధంగా వరిలో వచ్చేటువంటి తెల్ల కంకి దాని నివారణ గురించి వివరించడం జరిగింది అలాగే కార్టేవ కంపెనీ ప్రతినిధి అయినటువంటి వేణుమాధవ్ దోమ జీవిత చరిత్ర గురించి వివరించి వరిలో సుడిదోమను ఏ విధంగా నివరించాలో క్షుణ్ణంగా రైతులకు వివరించడం జరిగింది. నూతన ప్రొడక్ట్స్ మేనేజర్ అయినటువంటి పాండవుల గణేష్ దేలాడాక్సిన్, మావిలోన్ అనే నూతన ఉత్పాదనలు గురించి వివరంగా రైతులకు వివరించడం జరిగింది. అదేవిధంగా రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కొట్టేవా కంపెనీ ప్రతినిధులు అయినటువంటి ఆవుల రత్నాకర్, బాలకృష్ణ మొదలగు కంపెనీ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## రంగసాయిపేటలో గరుడ వాహనంపై స్వామివారి ఊరేగింపు

**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 19 (జనం సాక్షి) :** శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని రంగసాయిపేటలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి శ్రీ సీతారామచంద్ర స్వాముల వారిని చిన్న రథంపై గరుడ వాహన సేవలో భాగంగా ఊరేగించారు స్వామివారి రథానికి మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మంగళహారతులు పట్టారు జైశ్రీరామ్ అని నామస్మరణ చేస్తూ రథం ముందు సాగారు ఉత్సవ నిర్వాహకులు స్వామివారి రథాన్ని ఊరేగిస్తూ ప్రజలలో భక్తి భావాన్ని చాటారు ఈ కార్యక్రమంలో ఆలయ కౌంటర్ ట్రస్ట్ చైర్మన్ పులిగిల్ల వెంకటరమణ శాస్త్రి అర్చకులు తిరుమల శ్రీధర్ ఆచార్యులు వద్దిరాజు రంగారావు సోదరులు ఉత్సవ కమిటీ బాధ్యులు వనపదాస్ కృష్ణ బొలుగొట్టు అనిల్ శిరీష్ శంకేసి అనిల్ పాలకుర్తి సుమన్ రవళి ప్రవీణ్ రాకేష్ రాజేష్ సోమ అనిల్ శ్రీనివాస్ వెంకటస్వామి సరిత సుజాత రమాదేవి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# ధైర్యంగా ఓటెయ్యండి.. మేమున్నాం

- జిల్లా ఎస్పీ డా శబరిష్




**ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 19(జనంసాక్షి) :** మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన - ములుగు జిల్లాలో ప్రజలను ఓటు వేయమని ప్రోత్సహించేందుకు వారిలో నమ్మకం కలిగేలా ములుగు జిల్లా పోలీస్,సి ఆర్ పి ఎఫ్ భద్రతా బలగాలు సంయుక్తంగా జిల్లా ఎస్పీ, డి ఎస్ పి ఆధ్వర్యంలో ఫ్లాగ్‌మార్చ్‌ను నిర్వహించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజల్లో చైతన్యం నింపేందుకు, ఓటు వేయడానికి వారిని ప్రోత్సహించేందుకు జిల్లా పోలీసులు, సి ఆర్ పి ఎఫ్ బలగాలచే ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించామని మావోయిస్టులు లేదా ఇతర అసాంఘిక శక్తులు ప్రజలను పోలింగ్ ప్రక్రియలో పాల్గొనకుండా పౌరులను నిరుత్సాహపరచే అవకాశం ఉన్నందున ఎన్నికల సమయం లో తిరుగుబాటు కార్యకలా పాలు పెరుగకుండా ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించా మన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించుటకు రంగం సిద్ధం చేస్తున్నామని ఇప్పటికే అన్ని పోలీస్ స్టేషన్ లలో గల గ్రామాలలో ఎన్నికల పట్ల విశ్వాసం కలిగేలా కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో అదనపు ఎస్పీ సదానందం, డిఎస్పి రవీందర్ , సిఐ ములుగు రంజిత్ కుమార్, సిఐ పస్రా శంకర్, ఆర్ఐ ఆపరేషన్స్ సంతోష్, ఎస్ఐ వెంకటాపూర్ రాజు, ఎస్ఐ పస్ర కమలాకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఇతర పోలీస్ సి ఆర్ పి ఆఫ్ బాలగాలు పాల్గొన్నాయి.

## ఐలాపూర్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ



**ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 19(జనంసాక్షి) :** కన్నాయిగూడెం మండలం ఐలాపూర్ గ్రామంలో గల ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ సందర్శించారు. ఐలాపూర్ గ్రామం మావోయిస్టు ప్రభావిత గ్రామమైనందున ఆ ప్రాంతంలో ఎన్నికల నిర్వహణ ఈవీఎంల రవాణా వంటి అంశాలు సవాలుగా ఉన్నందున ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాల్సిందిగా ఏ ఎస్పీ ఏటూరునాగారం గితే మహేష్ ఐపిఎస్ కి అదేశించారు. అనంతరం ఐలాపూర్ గ్రామ ప్రజలతో ఊరి పెద్దలతో ఎన్నికల పట్ల చర్చించారు. గ్రామస్తులు ఎవరు కూడా మావోయిస్టు లకు ఇతర సంఘవిద్రోహ వ్యక్తులకు భయపడవలసిన అవసరం లేదని జిల్లా పోలీస్ యంత్రాంగం మీకు అండగా ఉంటుందని ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్పీ ఏటూరునాగారం, డిఎస్పీ ములుగు, రవీందర్ సిఐ, ఏటూరునాగారం సిఐ రాజు, కన్నాయిగూడెం ఎస్ఐ సురేష్ పాల్గొన్నారు.

## సీఎం సభకు తరలి వెళ్లిన ఉమ్మడి గొల్లచెర్ల కాంగ్రెస్ కార్యకర్తలు





**డోర్నకల్, ఏప్రిల్ 19 (జనం సాక్షి) :** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు భూక్యా డిజె శ్రీను నాయక్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ నామినేషన్ దాఖలు,జన జాతర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్, ఫైనాన్స్ డైరెక్టర్ మాలోత్ నెహ్రూ నాయక్ ఆదేశాల మేరకు డోర్నకల్ మండలం తో పాటు ఉమ్మడి గొల్లచెర్ల గ్రామలు, హున్యతండా,లింబ్యాతండా, కాస్నా తండా, కొత్త దుబ్బ తండ, పాత దుబ్బ తండా,గొల్లచర్ల గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు సీఎం సభకు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బానోత్ శ్రీను నాయక్ ,భూక్యా శ్రీనునాయక్,బానోత్ కోబల్ నాయక్,బాదావత్ బద్దు నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పగిడి పాల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ గంధం సిరి ఉపేందర్, ముద్దిరెడ్డి ఉపేందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గొడుగు సురేష్, నిమ్మలగొట్టు నాగభూషణం, ఆటో రాము, బాలకృష్ణ, మంగీలాల్ నాయక్, బానోత్ పర్తి నాయక్, భూక్యా రమేష్ నాయక్, భూక్య హరి రామ్ నాయక్, శంకర్ నాయక్, బానోత్ చిన్న నాయక్, వంకుడోత్ సీతా బావోజీ, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు తరలి వెళ్లారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ శిక్త పట్నాయక్



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 19 (జనం సాక్షి)** హనుమకొండ జిల్లా పరిధిలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శుక్రవారం తనిఖీ చేశారు.ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, నారాయణగిరి లోని ధాన్యం కొనుగోలు కేంద్రం తో పాటు వేలేరు మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన పలు వివరాలను అధికారులను, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద స్థానిక రైతులతో మాట్లాడి ధాన్యానికి సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రోజు ఎంతెంత ధాన్యం వస్తుందనే వివరాలతో పాటు తేమ శాతం, గన్నీ సంచులు, తూకాలు, కొనుగోలు చేసిన ధాన్యం వివరాల నమోదు, ఏర్పాట్ల వివరాలను కలెక్టర్ అధికారులను, నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా చేపట్టాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఏవైనా ఇబ్బందులు తలెత్తితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు రావాలన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ,అసిస్టెంట్ కలెక్టర్ శ్రద్ధశుక్ల, డిఆర్డిఓ నాగ పద్మజ, డీఎస్ఓ వసంత లక్ష్మి, ఇతర అధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి కే వన్నెతెచ్చిన గురువులు

### పదవి విరమణ సందర్భంగా వీడ్కోలు పలికిన పిఆర్టియు నాయకులు







**రేగొండ,ఏప్రిల్19(జనం సాక్షి)**అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని పిఆర్టియు టీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుణపు కిరణ్ కుమార్ అన్నారు.మడతపల్లి పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ బయాలజీ గావిధులు నిర్వహిస్తున్న కేసిపెద్ది మహేందర్ రాజు, లింగాల ప్రాథమికోన్నత పాఠశాలలో సెకండరీ టీచరుగా పనిచేస్తున్న పట్టేం సమ్మయ్య,కనిపర్తి ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న కనపర్తి సరోజన పదవి విరమణ జరుగగా శుక్రవారం సన్మాన సభ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా కుసుణపు కిరణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రతకు ఆ ముగ్గురు గురువులు ఇతోధికంగా కృషి చేశారని వారు పిల్లలను భావి భారత పౌరులను తయారు చేయడమే కాకుండా వారు పని చేసిన ఆయా పాఠశాలలో విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతూ తమ వంతు కృషి చేశారని కొనియాడారు.మరో అతిథి మండల శాఖ పిఆర్టియు అధ్యక్షులు దుస్సా సధాకర్ మాట్లాడుతూ మహేందర్ రాజు పట్టేం సమ్మయ్య, కనపర్తి సరోజనలు ఉపాధ్యాయ వృత్తిలో రాణించడమే కాకుండా పి. ఆర్. టి యు సంఘంలో ప్రాథమిక సభ్యులుగా సంఘ అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసి సంఘాన్ని బలోపేతం చేయడంలో తమ వంతు కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలలో సభాధ్యక్షులుగా సూరం లక్ష్మి మాదిరెడ్డి మహిపాల్ రెడ్డి సత్యనారాయణలు వ్యవహరించగా మండల విద్యాధికారి వేల్పుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరి గాని కృష్ణ బాగిర్తి పేట, చల్లగరిగే పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు అనితారెడ్డి ఝాన్సీ రెడ్డి, ఎల్లంకి బిక్షపతి గుండా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల మెజార్టీతో బలరాం నాయక్ గెలుపు ఖాయం

### బిఆర్ఎస్ పార్టీ చేల్లని పైస కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి:తక్కల్లపల్లి రవీందర్రావు



**నర్సంపేట జనం సాక్షి (ఏప్రిల్ 19)**పార్లమెంటు ఎన్నికల్లో మహ బాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోరిక బలరాం నాయక్ రెండు లక్షల పైచిలుకు మెజార్టీతో గెలవడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు దీమా వ్యక్తం చేశారు.నేడు మహబాద్ పార్లమెంటు పరిధిలో మానుకోట గడ్డపై నిర్వహించే జనజాగరణ సభకు నర్సంపేట నియోజకవర్గం నుండి తరలి వెళుతున్న కాంగ్రెస్ శ్రేణుల బస్సులను జిల్లా అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్రావు, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఓర్స్ తిరుపతి లు నర్సంపేట పట్టణంలో జండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహ బాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ రెండు లక్షల పైచిలుకు మెజార్టీతో గెలువడం లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు కదం తొక్కుతున్నారని, తెలంగాణ గడ్డ పోరాటాల గడ్డ అనీ, రాష్ట్ర ప్రజలు ఎంతో చైతన్యవంతులని ఈ ప్రాంతంలో మతోన్మాదులకు తావు లేదని,రాముని భక్తులమే కానీ రాముని ముసుగులో రాజకీయం చేయాలని చూస్తే తరిమికొడతామని హెచ్చరించారు. తెలంగాణలో అవినీతితో రాజ్యమేలిన బిఆర్ఎస్ పార్టీ నేడు చెల్లని పైసాగా మిగిలిందని డిపాజిట్లు నిలుపుకునే ప్రయత్నంలో కెసిఆర్ తాపత్రయం పడుతున్నాడని, ప్రజలు రాజ్యాంగ పరిరక్షణ భారతదేశ సుపరిపాలనకు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై పార్లమెంటు ఎన్నికల్లో ఓటు వేయాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దండెం రతన్ కుమార్ ఎన్ ఎస్ యు ఐ, జిల్లా అధ్యక్షుడు అఖిల్,కటారి ఉత్తమ్ కుమార్, ఓర్సు సాంబయ్య, వెంకన్న, సారంగం గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**బచ్చన్నపేట ఏప్రిల్ 19 ( జనం సాక్షి)** సిద్దిపేట జిల్లా దుద్దెడ క్రాసింగ్ టూల్ గేట్ వద్ద జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన సంద్దే ల అశోక్ (61) మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం అశోకు శుక్రవారం తన ఆరోగ్య నిమిత్తము సిద్దిపేట దగ్గర పొన్నల్లో ఉన్నటువంటి ఎల్ వి ప్రసాద్ హాస్పిటల్ లో చూపించుకోవడానికి బచ్చన్నపేట నుండి ఉదయం బయలుదేరగా దుద్దెడ క్రాసింగ్ వద్ద అటుగా వస్తున్న ఆటో టైరు పంపించారు కావడంతో ఒక్క సైట్ కి దూసుకు రాగా అశోక్ వెళ్తున్నటువంటి మోటార్ సైకిల్ కు డాష్ కొట్టడంతో అశోకు తలకు తీవ్రంగా గాయమై అధికంగా రక్తం పోవడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతునికి ముగ్గురు కుమారులు భార్య ఉన్నారు. కాగా శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిద్దిపేట ఏరియా హాస్పిటల్ తరలించినట్లు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం

## ఐదో తరగతి గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షల్లో సత్తా చాటిన ఎంపీపీ ఎస్ రంగయ్యపల్లి విద్యార్థులు



**రేగొండ,ఏప్రిల్ 19(జనంసాక్షి)**శుక్రవారం విడుదలైన గురుకుల 5వ తరగతి ప్రవేశ పరీక్ష టీజీ సెట్ 2024 ఫలితాలలో ఎంపీపీ ఎస్ రంగయ్యపల్లి విద్యార్థులు ప్రతిభ కనబరిచి నాలుగు సీట్లు సాధించారు.పరీక్ష రాసిన ఏడుగురు అమ్మాయిలలో కృష్ణవేణి, షైనీ, అక్షర, అక్షిత సీట్లు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె వనేంద్రమని తెలిపారు.ప్రతి సంవత్సరం మా పాఠశాల నుండి పోటీ పరీక్షలలో మరియు స్పోర్ట్స్ స్కూల్ పోటీలలో ప్రతిభ కనబరిచి సీట్లు సాధిస్తున్నారని తెలిపారు. మా పాఠశాల ఉపాధ్యాయ బృందం పోటీ పరీక్షలకు మరియు స్పోర్ట్స్ స్కూలుకు ప్రత్యేక శిక్షణ, తరగతులు నిర్వహించి కోచింగ్ ఇస్తున్నారని తెలిపారు.ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు కే బిక్షపతి, పాఠశాల పోటీ పరీక్షల ఇంచార్జ్ ఐత మహేందర్,బి రవికుమార్, జె పరంజ్యోతి పాల్గొని సీట్లు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## భువనగిరికి తరలి వెళ్లిన సిపిఎం నాయకులు. కార్యకర్తలు



**బచ్చన్నపేట ఏప్రిల్ 19( జనం సాక్షి)**సిపిఎం పార్టీ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి కామ్రేడు ఎండి జాంగిర్ శుక్రవారం రోజున భు వనగిరిలో నామినేషన్ వేయడానికి భువనగిరికి తరలి వెళ్లిన సిపిఎం బచ్చన్నపేట మండలం ప్రజలు మండల నాయకులు సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల అకౌంట్ సభ్యులు అశోక్. ఎడబోయిన రవీందర్ రెడ్డి. బైరగోని బలరాములు. తాడూరి వెంకటమ్మ. తాడెం రాములు.పొన్నాల రాజవ్వ. చొక్కా సులోచన. బోడపట్ల బాలరాజు. జేరిపోతుల రవీందర్. బోదాసు సుధాకర్. పర్వతం నరసింహులు. గోలకొండ ఈదమ్మ.భాశెట్టి శోభ.బొట్టు కమలమ్మ.భావనపల్లి సంపూర్ణ. అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలి వెళ్లారు

## వాహన తనిఖీలు ముమ్మరం



**ఖానాపూర్ ఏప్రిల్ 19 (జనంసాక్షి)**సర్కిల్ పరిధిలోని జిల్లా సరిహద్దు బాదనకుర్తి తనిఖీ కేంద్రం వద్ద వాహనాల తనిఖీలను పోలీసులు ముమ్మరం చేశారు. శుక్రవారం ఈ సందర్భంగా ప్రతి వాహనాన్ని ఆపి క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల నిబంధనలలో భాగంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ వాహన తనిఖీల్లో ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసుల తనిఖీల్లో 7.72 లక్షలు లభ్యం



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 19 (జనం సాక్షి)** వరంగల్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యములో రాబోయే లోకసభ ఎలక్షన్ లలో భాగంగా నిర్వహించిన వాహనాల తనిఖీలో అండర్ బ్రిడ్జి, శివనగర్ ఏరియా లో సరియైన ఆధారాలు లేకుండా నగదు డబ్బు రవాణా చేస్తున్న 1). చిన్నేపల్లి దిలీప్ నివాసం: చారబౌలి, వరంగల్ కు చెందినతని వద్ద రూ: 6.70.000/- రూపాయలు 2) చిదిరాల మయూరి . శాంతి నగర్, వరంగల్ అను ఆమె వద్ద రూ : 1.02.000 /- ఎలాంటి డాక్యుమెంట్స్ లేకుండా రవాణా చేస్తున్నందున స్వాధీనంలోకి తీసుకొని మొత్తం నగదు: రూ 7.72.000/- ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ టీం ఇన్చార్జి గారికి తగు చర్య నిమిత్తం అప్పగించనైనది . ఇట్టి వాహనాల తనిఖీలో.గోపి, ఇన్స్పెక్టర్ మట్వాడ పి మల్లయ్య ఇన్స్పెక్టర్ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ మరియు డివిజన్ ఎస్ ఐ లు లు విట్టల్, వెంకన్న, గాలిబ్ షరీఫ్ , మునీరుల్ల, గోవర్ధన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

# ఆదివాసీ ఎంపిటిసి బాలకృష్ణ వృత్తి పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

## జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర



**నూగూర్ వెంకటాపురం ఏప్రిల్ 19(జనం సాక్షి ):-**శుక్రవారం వెంకటాపురం మండలం కొమరం భీం కాలనీలో ఆదివాసీ సమావేశంఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర మాట్లాడుతూ.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎటపాక కన్నాయి గూడెం ఆదివాసి ఎంపీటీసీ అ యిన వరస బాలకృష్ణను రాజకీయ పార్టీల కుట్రతోనే హత్య చేశారని ఆయన ఆరోపించారు.ఆంధ్ర వాదంతో వలసలుగా వచ్చి ఆదివాసి ప్రజాపతి నిధిని దౌర్జన్యంగా దాడి చేసి చంపడం రాజకీయ పార్టీలకు అలవాటుగా మారిందని, ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి ప్రజా ప్రతినిధులకు నాయకులకు రక్షణ కరువైందని అన్నారు.ఐదో షెడ్యూలు భూభాగంలో ఏ రాజకీయ పార్టీ నాయకులు రావద్దని మా ఊళ్లో మా రాజ్యం అని రాజ్యాంగం చెబుతున్నప్పటికీ వలస గిరిజనేతరులు ఏజెన్సీ ప్రాంతంలోకి వచ్చి ఆదివాసి చట్టాలను తుంగలో తొక్కి ఆదివాసి నాయకులను హత్య చేసే పరిస్థితి వచ్చిందని, బాలకృష్ణ హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని,లేని పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు రేగ గణేష్ ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్,ప్రధాన కార్యదర్శి కనితి వెంకటకృష్ణ ,కొమరం భీ ఆదివాసులు పాల్గొన్నారు.

# నన్ను ఆదరించండి భారీ మెజార్టీతో గెలిపించండి

## బిజెపి అభ్యర్థి అజ్మీర్ సీతారాం నాయక్



**నర్సంపేట జనం సాక్షి ( ఏప్రిల్ 19)** భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు ఆధ్వర్యంలో సర్వాపురం ఇంటిదగ్గర ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీర్ సీతారాం నాయక్ విచ్చేసి మాట్లాడుతూ పార్లమెంట్ లో మీ నర్సంపేట ప్రజలు నన్ను ఆదరించి ఒకసారి పార్లమెంటు పంపారు మరొకసారి ఆదరించి మళ్లీ పార్లమెంటుకు పంపుతారని ఆశిస్తున్నాను నర్సంపేట ను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తాను అని దేశం మొత్తం మోడీ హావా నడుస్తుందని బూత్ అధ్యక్షులతో మాట్లాడుతూ రాబోవు పార్లమెంట్ ఎలక్షన్ లో ప్రతి బూత్ అధ్యక్షుడు పార్లమెంటు గెలుపులో ముందుండాలని ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి మరోసారి మోడీ సర్కార్ అని నేను నినాదంతో ముందుకు సాగి మహబూబాబాద్ ఎంపీ స్థానాన్ని నరేంద్ర మోడీ గిఫ్టుగా ఇవ్వాలని ప్రతి బూత్ అధ్యక్షుడు కంకణం కట్టుకోవాలని అన్నారు అనంతరం పార్టీలోకి నరేంద్ర మోడీ గారి సంక్షేమ ఫలాలు నరేంద్ర మోడీ గారి అభివృద్ధి చూసి లిబీఆర్ఎస్ కాంగ్రెస్లి నుండి జాయినింగ్ అయిన వారిని ఆహ్వానించి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం కేంద్రా పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులను కలిసి ఓటును అభ్యసించారు లబ్ధిదారులకు అనేక కేంద్ర పథకాలు ఉన్నాయి వాటిని సద్వినియోగం చేసుకోగలరని వేడుకున్నారు ఇట్టి కార్యక్రమంలో కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు ,బూత్ అధ్యక్షులు, పట్టణ కమిటీ సభ్యులు, బిజెపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కంఠమేశ్వరుని ఉత్సవాలకు హాజరైన మోకుదెబ్బ రమేష్ గౌడ్



**వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 19 (జనం సాక్షి)**వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలోని వెంకటాపురం గ్రామంలో శుక్రవారం జరిగిన శ్రీ కంఠమేశ్వర స్వామి పండుగ ఉత్సవాలకు గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలలో భాగంగా ఈ నెల 18 న ఆలయంలో దోర్నపాక అలంకరణ జరుగగా శుక్రవారం రోజుగ్రామంలోని గౌడ కులానికి చెందిన పురుషులు నూతన తెల్ల వస్త్రాలు ధరించి కొత్త బిందెలో పరిశుభ్రమైన నీరు పోసి బిందెలు ఎత్తుకొని గౌడ పూజారులు రమేష్,లక్ష్మణ్ ల ఆధ్వర్యంలో డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా ఆలయంలోని విగ్రహాలకు జలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మంగళహారతులతో మహిళలు ,బంధువులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు పొగాకు కృష్ణమూర్తి గౌడ్, ఉపాధ్యక్షులు కక్కేర్ల సాంబయ్య గౌడ్, కోశాధికారి బొమ్మగాని సదానందం గౌడ్, పొగాకు సదయ్య గౌడ్, గుండెబోయిన సుధాకర్ గౌడ్, గుండెబోయిన సాంబయ్య గౌడ్, ముత్యాల వెంకన్న గౌడ్, గడ్డమీది శివ శంకర్ గౌడ్, బొమ్మగాని రాజేష్ గౌడ్, పొగాకు సమ్మాలు గౌడ్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల వెంకట్ గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శులు జునూరి నరేష్ గౌడ్, గోపగాని శోభన్ గౌడ్, దుగ్గొండి మండలం అధ్యక్షులు తడుక కొమురయ్య గౌడ్, పొగాకు రమేష్ గౌడ్, డివిజన్ యువజన సంఘం అధ్యక్షులు ఎరుకొండ కర్ణాకర్ గౌడ్, కక్కేర్ల రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరూరి రమేష్ ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించుకుంటాం

## బిజెపి శక్తి కేంద్రం ఇంచార్జ్ బూర్ల విష్ణు



**స్టేషన్ ఘన్పూర్ , ఏప్రిల్ 19 , (జనం సాక్షి ) :**వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించుకుంటామని బిజెపి శక్తి కేంద్రం ఇంచార్జ్ బూర్ల విష్ణు అన్నారు. వరంగల్ ఎంపీ అభ్యర్థి గా భారతీయ జనతా పార్టీ తరుపున పోటీ చేస్తున్న అరూరీ రమేష్ గెలుపు కోసం ఈరోజు శివుని పల్లిలో గల నాలుగు బూతులలో బిజెపి ఆధ్వర్యంలో ప్రచారము నిర్వహి ంచడం జరిగింది. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు సరైన పరి పాలన అందించిఉంటే అన్నగారై నటువంటి నందమూ రి తారక రామారావు ఎందుకు పార్టీ పెట్టిండో, తొమ్మిది నెలలోనే అధికారంలోకి వచ్చిండు, మీ కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టిండు,గతం తెలుసుకోవలని మీకాంగ్రెస్ పార్టీ పాలనలో అరాచకాలు దోపిడీలు అవి మాత్రమే మీకు సొంతం అని అన్నారు. బిజెపి గురించి తప్పుడు ప్రచా రం చేస్తే ఊరుకునేది లేదు, మీకు దమ్ముంటే వ్యక్తుల గురించి మాట్లాడటం కాదు పని చేసి ఓట్లు అడగండి అది నాయకుడి లక్ష్యంఅని,ఎమ్మెల్యే పదవికి కడియం శ్రీహరిని రాజీనామా చేసి ఓట్లు అడగమని చెప్పలని అన్నారు. కడియం శ్రీహరి, కడియం కావ్య రాజకీయం, ప్రజల కోసం సేవ చేసేవారు కదా రాజీనామా చేసి గెలవాలని అన్నారు.భారతీయ జనతా పార్టీ బలపరిచిన వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలని, ప్రచారం నిర్వహిస్తూ, కరపత్రాలు పంచడం జరిగింది. అలాగే ఇంటింటికి భారత ప్రధాని నరేంద్ర మోడీ 10 సంవత్సరాల సుపరి పాలనగురించి తెలియజేస్తూఅయోధ్యలో రామమంది రం, ఆర్టికల్ 370 రద్దు, మహిళా రిజర్వేషన్, త్రిపుల్ తలాక్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, వన్ నేషన్ వన్ రేషన్, ఆయుష్మాన్ భారత్, గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, అటల్ పెన్షన్ యోజన, జీవన్ జ్యోతి బీమా యోజన తదితర పథకముల గురించి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించడం జరిగింది.భారతీయ జనతా పార్టీ కరపత్రం చూపిస్తూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ని, ప్రధానమంత్రిని చేయాలని, కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమం లో స్టేషన్ ఘనపూర్ మండల భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షుడు సట్ల వెంకట రమణ , శివునిపల్లి శక్తి కేంద్రం ఇంచార్జిబూర్ల విష్ణు,సీనియర్ నాయకులు వంగ వేణు, బూర్ల చిరంజీవి, కొలనుపాక శరత్ కుమార్,రడపాక ప్రదీప్,కుమ్మం సతీష్, ధనుష్, కుంభం రాజు, గుర్రం రాజు,స్థానిక బూత్ కమిటీసభ్యు లు పెద్ది రాజబాబు, బండారి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఈవీఎం, వీవీ ప్యాట్ ల తరలింపు

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ బ్యూరో, ఏప్రిల్ (జనం సాక్షి ) 19):** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పకడ్బందీగా ఈవీఎం, వీవీ ప్యాట్ లను తరలించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం నాడు, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం)ల గోదాము నుంచి మూడు నియోజకవర్గాల వారీగా స్ట్రాంగ్ రూంలలో భద్రపరిచేందుకు ఈవీఎం, వీవీ ప్యాట్ ల తరలింపు ప్రక్రియను అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లిఅదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్, సహాయ రిటర్నింగ్ అధికారి 100-పాలకుర్తి అండ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, సహాయ రిటర్నింగ్ అధికారి 098-జనగామ ఆర్డీవో డి.కొమురయ్య, సహాయ రిటర్నింగ్ అధికారి 099-ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవో డిఎస్. వెంకన్నలతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం సూచనల మేరకు బ్యాలెట్ యూనిట్స్ (1085), కంట్రోల్ యూనిట్స్ (10 85), వీవీ ప్యాట్స్ (1216) లను మూడు నియో జకవర్గాల వారీగా స్ట్రాంగ్ రూంలకు తరలించాలన్నారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్ ల వివరాల స్కానింగ్ ను పకడ్బందీగా నిర్వహించి, ధృవీకరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి చెంచారపు శ్రీనివాసరెడ్డి, బిఆర్ఎస్ ప్రతినిధి విజయభాస్కర్, సీపీఎం పార్టీ ప్రతినిధి జోగు ప్రకాశ్,సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధానిని చేయండి

### ప్రజలకు డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు పిలుపు

### కాంగ్రెస్ లో చేరిన దిలావర్ పూర్ మండల బీఆర్ఎస్ నాయకులు



**నిర్మల్ బ్యూరో, ఏప్రిల్19,జనంసాక్షి,,,** దేశం కోసం గాంధీ కు టుంబం సర్వం త్యాగం చేసిందని, ఆ కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయాలని డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు అన్నారు. దిలావర్పూర్ మండలంలోని బీఆర్ఎస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, ప్రస్తుత దిలావర్పూర్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, ఎంపీపీ అక్షర అనిల్ కుమార్, మండల రైతు బంధు కో ఆర్డినేటర్ కె.రాజేశ్వర్, వైస్ ఎంపీపీ బాపురావు, కదిలి దేవస్థానం చైర్మన్ వెంకట్ రావు, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు స్వామి గౌడ్, ఆర్. మహేష్ ,తిరుమల శ్రీనివాస్ , మాజీ ఎంపీపీ అమృత చిన్నరెడ్డి, న్యూ లోలం సర్పంచ్ ఒడ్నం సవిత కృష్ణ, దిలావర్పూర్ గ్రామ అధ్యక్షులు దానే రవి, బుజంగారావు, కదిలి ఉప సర్పంచ్ మారుతి పటేల్ , పిఎసిఎస్ డైరెక్టర్ దత్తురం పటేల్ సాంబాజీ పటేల్ సర్నారెడ్డి, మాజీ సర్పంచ్ , ఎ.లక్ష్మణ్ ,పెద్ద ఎత్తున ఆ పార్టీకి మూకుమ్మడిగా రాజీనామాలు చేసి శుక్రవారం డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు సమక్షంలో జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ ఎర్రవోతూ రాజేంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశం లో హస్తం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ ప్రధాని అయితే ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని కనీసంగా 15 సీట్లలో గెలిపించి.. రాహుల్ ప్రధాని కావడానికి సహకరించాలని కోరారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితే ధరల నియంత్రణ ఉంటుందని తెలిపారు.. మోదీ పాలనలో ప్రజలకు చేసింది ఏమి లేదని, కేవలం కార్పొరేట్ కంపెనీలకు లాభం చేశారని మండిపడ్డారు. ఉమ్మడి పార్లమెంటు స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 22న పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణ నామినేషన్ దాఖలు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదిలాబాదుకు వస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో దిలావర్పూర్ మండల పార్టీ అధ్యక్షులు తక్కల సాగర్ రెడ్డి ,అరుగుల రమణ ,నర్సాపూర్ మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రకరణ్ రెడ్డి ,మహేందర్,శ్రీహరి,రాంపూర్ తాజా మాజీ సర్పంచ్ గోవింద్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆదివాసీ ఎంపిటిసి బాలకృష్ణ మృతి పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

### జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర



**నూగూర్ వెంకటాపురం ఏప్రిల్ 19(జనం సాక్షి ):**-శుక్రవారం వెంకటాపురం మండలం కొమరం భీం కాలనీలో ఆదివాసీ సమావేశంఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర మాట్లాడుతూ.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎటపాక కన్నాయిగూడెం ఆదివాసి ఎంపీటీసీ అయిన వరస బాలకృష్ణను రాజకీయ పార్టీల కుట్రతోనే హత్య చేశారని ఆయన ఆరోపించారు.ఆంధ్ర వాదంతో వలసలుగా వచ్చి ఆదివాసి ప్రజాపతి నిధిని దౌర్జన్యంగా దాడి చేసి చంపడం రాజకీయ పార్టీలకు అలవాటుగా మారిందని, ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి ప్రజా ప్రతినిధులకు నాయకులకు రక్షణ కరువైందని అన్నారు.ఐదో షెడ్యూలు భూభాగంలో ఏ రాజకీయ పార్టీ నాయకులు రావద్దని మా ఊళ్లో మా రాజ్యం అని రాజ్యాంగం చెబుతున్నప్పటికీ వలస గిరిజనేతరులు ఏజెన్సీ ప్రాంతంలోకి వచ్చి ఆదివాసి చట్టాలను తుంగలో తొక్కి ఆదివాసి నాయకులను హత్య చేసే పరిస్థితి వచ్చిందని, బాలకృష్ణ హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని,లేని పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు రేగ గణేష్ ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్,ప్రధాన కార్యదర్శి కనితి వెంకటకృష్ణ ,కొమరం భీ ఆదివాసులు పాల్గొన్నారు.

### ముస్తఫాపూర్ గ్రామంలో వాటర్ షెడ్ వాతావరణ నిర్ధారిత పథకం క్లైమెట్ ప్రూపింగ్ ప్రాజెక్టు ప్రారంభోత్సవం



**భీమదేవరపల్లిఏప్రిల్ 19 (జనం సాక్షి)** ఏకే విశ్వనాథరెడ్డి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ నిర్వహణలో ముస్తఫాపూర్ గ్రామంలో నాబార్డ్ డీడీఎం చంద్రశేఖర్ వాటర్ షెడ్ వాతావరణ నిర్ధారిత పథకం (క్లైమెట్ ప్రూపింగ్ ప్రాజెక్టు) ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాజెక్టు యొక్క ఉద్దేశ్యం తెలియచేస్తూ "వ్యవసాయంలో వాతావరణ మార్పులు - ప్రతికూల తీవ్రతను తగ్గించడం, మరింత మెరుగైన భూసారం, నీటి సంరక్షణ- యాజమాన్య పద్ధతుల ద్వారా భూములు, పశు జీవాల ఉత్పాదకత మెరుగుపరచడం తద్వారా చిన్న సన్న కారు రైతుల ఆదాయాన్ని జీవన భద్రతను పెంచడం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ జనరల్ మేనేజర్ మార్పాటి రాంరెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ టి. దేవేందర్, బ్యాంకు డైరెక్టర్ బొల్లిపెల్లి వీరారెడ్డి, వాటర్ షెడ్ కమిటి సభ్యులు, ఎన్.పి.ఓ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### ఇంటింటా సర్వే తప్పనిసరిగా నిర్వహించాలి సిడిపిఓ సరిత



**ఖానాపూర్ ఏప్రిల్ 19 (జనంసాక్షి)**ప్రాజెక్ట్ పరిధిలో అంగన్వాడీ కార్యకర్తలు వారి వారి పరిధిలో గల ఇంటింటా సర్వేలను తప్పనిసరిగా నిర్వహించాలని సిడిపిఓ సరిత సూచించారు. శుక్రవారం ప్రాజెక్ట్ పరిధిలోని ఖానాపూర్, పెంబి, పరిమండల్ సెక్టార్ల అంగన్వాడి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పలు సూచనలు చేశారు. అలాగే పిల్లల బరువు, ఎత్తు వివరాలను సైతం ఫోటోతో సహా పొందు పరచాలని సూచించారు. ఇంటింటా సర్వేలో భాగంగా ఆధార్ వివరాలు పుట్టిన తేదీలను ఆన్లైన్ ఆప్ లో పొందుపరచాలన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని, వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని తగిన వేశంలో సూపర్వైజర్లు, రాధా, షహనాజ్ లు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

### ఇద్దరిపై కేసు నమోదు



**వెంకటాపూర్(రామప్ప) ఏప్రిల్ 19( జనం సాక్షి):**-మండలంలోని మల్లయ్య పల్లి గ్రామంలో గుడుంబా స్థావరాలపై శుక్రవారం వెంకటాపూర్ ఎస్ఐ చల్లా రాజు ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన జాటోత్ సరోజన, జాటోత్ జ్యోతి గ్రామంలో గుడుంబా అమ్ముతున్నారని తెలుసుకొని వారి వారి గుడుంబా స్థావరాలపై దాడి చేసి 15 లిటర్ల గుడుంబాని స్వాధీనం చేసుకొని, 400 లిటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు.ఎస్ఐ రాజు మాట్లాడుతూ గ్రామాల్లో గుడుంబా అమ్మడం,తయారు చేయడం చటరీత్యా నేరమని అన్నారు.ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**కన్నాయిగూడెం, ఏప్రిల్ 19(జనం సాక్షి)**ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని బొల్లెపల్లి గ్రామానికి చెందిన సుతారి భాను ప్రకాష్బైక్ పై నుండి పడి వైద్యం పొందుతూ మృతి చెందిన భాను ప్రకాష్ దశదిన కర్మలకు వారి తల్లిదండ్రులు సుతారి చంద్రకళ- పొట్టయ్యలకు ముప్పనపల్లి సహాయనిధి టీం అధ్యక్షుడు అబ్బు సతీష్ ఆధ్వర్యంలో 6వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులు తమల సమ్మయ్య గౌడ్, పుణెం సంపత్ కుమార్, గ్రామ పెద్దలు చేల నాగేశ్వరరావు, చేల సమ్మయ్య, పూనెం రామయ్య, మల్లెల రవి, పూనెం రవి, సుతారి కాంతారావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి గంగం నరసింహారెడ్డి



**జనగామ బ్యూరో, ఏప్రిల్ 19(జనంసాక్షి ):** శుక్రవారం నర్మెట మండల కేంద్రంలోని కేఎస్ ఆర్ గార్డెన్లో గొనెలా కవిత శ్రీనివాస్ దంపతుల ఏకైక పుత్రిక నూతన వధూ వరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి గంగం నరసింహారెడ్డి, నర్మెట మండల అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు చెవుల పర్వరా ములు, ఓబిసిల్ మండల అధ్యక్షులు బండి అశోక్, సొసైటీ డైరెక్టర్ కూకట్ల చంద్రమౌళి, ఎంపీటీసీ కళ్యాణం మురళి, మహిళా మండల అధ్యక్షురాలు దేవులపల్లి భాగ్యలక్ష్మి, గ్రామ శాఖ అధ్యక్షులు ప్రజ్ఞపురం శ్రీధర్, సీనియర్ నాయకులు ధన్నారపు వీరారెడ్డి,చెవుల రాజు, కొన్నే ఆంజనేయులు, బత్తుల కరుణాకర్ ,శివరాత్రి మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న డబ్బులు పట్టివేత

**నేరడిగొండ ఏప్రిల్19(జనంసాక్షి)**జరగబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం రోజున మండల సమీపంలోని రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద ఫ్లాయింగ్ స్క్వాడ్ టీం(ఎఫ్ఎస్టి టీమ్)పోలీసులు తనిఖీ నిర్వహిస్తుండగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం శాంతినగర్ కు చెందిన అంకర్ రవి కుమార్ అక్రమంగా తరలిస్తున్న రూ.2లక్షల 50వేలు డబ్బులను అదుపులోకి తీసుకుని డబ్బులు సీజ్ చేశారు.అలాగే మహారాష్ట్ర యావత్ మాల్ జిల్లా డిగ్నూర్ గ్రామానికి చెందిన జాధవ్ పృథివీ ప్రకాష్ ఎన్నికల కోడ్ విరుద్ధంగా అక్రమంగా తరలిస్తున్న 2లక్షల 67వేలు పట్టుబడ్డ డబ్బులు ఎఫ్ఎస్ టీం అధికారులు సీజ్ చేశారు.అక్రమంగా మద్యం డబ్బు ఇతర నిషేధిత మాదకద్రవ్యాలు వస్తువులను రవాణా ఆస్కారం లేకుండా చెక్ పోస్టుల వద్ద పకడ్బందీగా తనిఖీ నిర్వహిస్తామని ఫ్లాయింగ్ స్క్వాడ్ అధికారి బిర్రు భాస్కర్ సిఐ,ఎస్ఐ శ్రీకాంత్ పేర్కొన్నారు.